# మైనార్టీల సంక్షేమానికి సర్కారు కృషి

- బీఆర్ఎస్, బీజేపీ ఎప్పుడూ ఒక్కటి కాదు
- తెలంగాణలో మళ్లీ అధికారం కేసీఆర్‌దే..
- మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోం మంత్రి మహమూద్ అలీ
- నా రాజకీయ జీవితంలో మైనార్టీల పాత్ర ఎందో ఉంది
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీలు



57వ డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 14 : మైనార్టీల సంక్షేమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ ఆలీ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుద్దూస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రితోపాటు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ 50 ఏళ్లుగా గత పాలకులు ముస్లిం మైనార్టీలను విస్మరించారన్నారు. ఒక కార్పొరేషన్ పదవి కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి, నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ లాగా షాదీ ముబారక్ ద్వారా రూ.1,00,116 ఇస్తున్నారన్నారు. రంజాన్ పండగను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. గతంలో మైనార్టీల సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో కేసీఆర్ నిధులు కేటాయిస్తున్నారన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఓవర్సీస్ పథకం ద్వారా 3300 మంది లబ్ధి పొందారన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ అంతర్గత సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 3 తర్వాత తెలంగాణలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఆ తర్వాత రూ.5వేల కోట్లతో ముస్లిం మైనార్టీలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సీఎం కేసీఆర్ సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ డైనమిక్ లీడరని, మైనార్టీలంతా ఐక్యతతో పనిచేసి వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**మైనార్టీల పాత్ర మరువలేనిది**

తన రాజకీయ జీవితంలో మైనార్టీల పాత్ర ఎంతో ఉందని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మైనార్టీలకు తాను అండగా ఉంటూ వచ్చానని గుర్తు చేశారు. తాను అన్నిమతాలకు గౌరవం ఇస్తానని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించే సత్తా లేక ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర తనదని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా సేవలు చేశానన్నారు. ఈ సారి ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తనను గెలిపించడానికి కట్టుబడి ఉండాలని కోరారు. బీఆర్ఎస్ ఇంటిని పగులగొట్టి దొంగలు దూరాలని చూస్తున్నారని, వారి మాయ మాటల్లో పడిపోవద్దన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ. 50లక్షలతో ఉసూల్‌ఖానా నిర్మించినట్లు తెలిపారు. అలాంకర్ వద్ద మరొకటి రూ.40లక్షలతో నిర్మించనున్నట్లు తెలిపారు. కాగా, హోంమంత్రిని, చీఫ్‌విప్‌ను మైనార్టీ నాయకులు శాలువాతో సన్మానించి, గజమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే, వివిధ పార్టీలకు చెందిన 300 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి మహమూద్ ఆలీ, వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసఫ్ జాహిద్, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, మైనార్టీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నయీముద్దీన్, నాయకులు జహీర్, బ్లూబర్డ్ విద్యాసంస్థల కార్యదర్శి అబ్దుల్ మాజీద్, మౌలానా సయ్యద్, మసూద్ మహ్మద్, ఖాసీం ఖాన్, మహ్మద్ అబ్దుల్, అన్వర్, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, మహ్మద్, అఫ్జల్, సోనీ, బియాబాని, హుస్సేన్, ఖలీల్, మహ్మద్ షరీఫ్, మహ్మద్ అన్వర్, తస్లీమా కౌర్, ఇస్మాయిల్, రజియా, రిజ్వానా, సత్తార్, కరీమున్నీసా బేగం పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో రోజు రోజుకు కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో పార్టీలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. అందులో భాగంగా బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో 10,11,57 డివిజన్లకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. 10వ డివిజన్‌కు చెందిన విశ్వభారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నయీమ్, 50 మంది కార్యకర్తలు చేరగా, 57 డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కార్యకర్తలు రాజీనామా చేసి కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అలాగే, 11వ డివిజన్ కమల్ ఆధ్వర్యంలో మంతెన నవ్య, నరేశ్, నదియా, పెరుమాండ్ల విష్ణువర్ధన్ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. తమ సంపూర్ణ మద్దతును దాస్యం వినయ్ భాస్కర్‌కు ప్రకటించారు. కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, ఖుద్దూస్, మాజీ కార్పొరేటర్ మేకల బాపూరావు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

## సమాజ మనుగడకు ఓటు కీలకం

హనుమకొండ, నవంబర్ 14 : సమాజ మనుగడకు ఓటు కీలకమని అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. మంగళవారం జిల్లా మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అదనపు డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, నోడల్ అధికారి హరిప్రసాద్, సహాయ అధికారి శ్రీనివాస్‌రావు, ఓరుగంటి లైలా, డీసీపీవో సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితారెడ్డి, ఐసీడీసీఎస్ సూపర్‌వైజర్లు, మెప్మా, డీఆర్డీఏ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14: హనుమకొండలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఓటుహక్కు ప్రాముఖ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పీ దివాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సవ్వాసి శ్రీనివాస్ పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులతో బార్ అసోసియేషన్ బాధ్యులు

## వరంగల్ న్యాయస్థానం నిత్య పాఠశాల

వరంగల్ లీగల్, నవంబర్ 14 : వరంగల్ న్యాయస్థానం న్యాయవాదులు, న్యాయమూర్తులు ఒక నిత్య పాఠశాల వంటిదని, ఇక్కడి సుప్రసిద్ధ న్యాయవాదులు న్యాయశాస్త్ర అభివృద్ధికి సేవ చేస్తున్నారని జిల్లా అదనపు జడ్జి మండ వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఇటీవల వరంగల్, హనుమకొండ జిల్లాల కోర్టుల్లో పనిచేసి, బదిలీపై వెళుతున్న జడ్జిలు జయలక్ష్మి, ఎం నరసింహమూర్తి, మండ వెంకటేశ్వరరావును మంగళవారం బార్ అసోసియేషన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. వారి సేవలను పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు కొనియాడారు. కార్యక్రమంలో జడ్జిలు కృష్ణమూర్తి, కోక రాధదేవితో పాటు ఇరు జిల్లాల న్యాయమూర్తులు, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శ్యాంసుందర్ రెడ్డి, వరంగల్ అధ్యక్షుడు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, జనరల్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాలు ప్రారంభం



ప్రారంభిస్తున్న సునీత, గంగు ఉపేంద్రశర్మ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక మాసోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ రాముల సునీత దేవాలయాన్ని సందర్శించి రుద్రాభిషేకం అనంతరం లాంఛనంగా పూజా కార్యక్రమాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈవోకు సూచించారు. అనంతరం ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ ఈ మాసమంతా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, రుద్రహోమాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, 17న నాగులచవితికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో వెంకటయ్య తెలిపారు.

## ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

కాజీపేట, నవంబర్ 14 : ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కాజీపేట సీఐ సార్ల రాజు సూచించారు. డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును మంగళవారం ఆయన ప్రారంభించారు. డాక్టర్ రఘుపతి ఓరుగంటి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి బొల్లెపల్లి రాజేశ్, కోశాధికారి కైలాస్ అగర్వాల్, సభ్యులు కోండ్ర శంకర్, రాజేశ్, సారయ్య, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, మహమూద్ అలీ, సుధాకర్‌రెడ్డి, నర్సింగరావు, పుల్లారెడ్డి, రంగారావు, అశోక్ పాల్గొన్నారు.

## 'దాస్యం' గెలుపు కోసం జోరుగా ప్రచారం



కాజీపేట : సోమిడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాజీపేట, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి చీఫ్ విప్, పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాజీపేట 62 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయయకుడు తేలు సారంగపాణి ఆధ్వర్యంలో సోమిడి, రహమత్‌నగర్ తదితర బూత్‌ల పరిధిలో గడపగడపకూ తిరుగుతూ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. ముఖ్య అతిథిగా ఆర్టీఏ సభ్యుడు కాటాపురం రాజు మాట్లాడుతూ కాజీపేటలో వినయ్‌భాస్కర్ ఎవరూ ఊహించని అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెనిశెట్టి రఘు, ఫర్హాన్, పాము రాజేశ్, యూత్ అధ్యక్షుడు సుభాష్, మండల సుబ్బు, మునగాల విజయ్, గొట్టిముక్కుల వేణు , విజేందర్, హరి, నాని, ప్రసాద్, సానియా, అనిత పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరో మారు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ కోరారు. డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లి రాజేశ్, సురేశ్, గణేశ్, ముప్పు సతీశ్, నక్క జ్యోతి, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగేరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గిర్మాజీపేట : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

## పర్వతారోహణకు రాము ఎంపిక



హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరిగే పర్వతారోహణ, రాక్ క్లైమింగ్‌కు ఎల్బీ కాలేజీ ఎన్‌సీసీ పదో తెలంగాణ బెటాలియన్ కెడెట్ బీ రాము ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. దేశంలోనే అత్యంత కఠినమైన ఈ పర్వతారోహణకు రాముకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రామును కాలేజీ చైర్మన్ నిరంజన్, సెక్రటరీ ఈ రాజేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి అభినందించారు.



వివిధ వేషధారణలో చిన్నారులు

## 'సన్ షైన్ ప్లే'లో బాలల దినోత్సవం

హనుమకొండ, నవంబర్ 14 : హనుమకొండ భవానీ నగరంలోని సన్ షైన్ స్కూల్‌లో బాలల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రైతులు, డాక్టర్లు, ఫ్రీడమ్ ఫైటర్స్, టీచర్స్, సైనికులుగా వేసిన వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరేశ్ గుప్తా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.